క్లుప్తంగా

వారాంతపు సంత

అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్ గ్రంథాలయం వద్ద బుధవారం వారాంతపు సంత (లైబజార్) నిర్వహిస్తారు.

వైద్య సేవలు

అల్వాల్, మల్కాజిగిరి, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో బుధవారం గర్భిణుల వివరాల నమోదు, జనరల్ పరీక్షలు, హోమియో వైద్యం నిర్వహిస్తారు.

నేడు ముగ్గుల పోటీలు

మల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం, నాచారం సంఘం సంయుక్తాధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నాచారం అన్నపూర్ణ కాలనీ పార్క్ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు తిప్పిరి రాజబాబు, రాష్ట్ర కో ఆర్డినేటర్ గంథం నాగేశ్వర్‌రావు తెలిపారు. హబ్సిగూడలోని సుప్రభాత్ హోటల్‌లో ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ అనంతరం మున్నూరు కాపు సంఘం కేలండర్ ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు.

రేపు ఆత్మీయ సన్మానం

రామంతాపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రామంతాపూర్ విభాగం ఆధ్వర్యంలో 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గుప్తా గార్డెన్‌లో ఉన్న సీనియర్ సిటిజన్ భవనంలో ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు పద్మారెడ్డి, కేదారేశ్వరావు తెలిపారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కుషాయిగూడ: తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎల్బీనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ అన్నారు. వీబీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మన్మోహన్ యాదవ్ చేతుల మీదుగా మంగళవారం కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు సేవ చేయాలని ఉద్దేశం చాలా గొప్పది పేర్కొన్నారు. అనంతరం కుషాయిగూడ సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విశ్వకర్మ ట్రస్ట్ నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ట్రస్ట్ ప్రధాన సలహాదారుడు, వీబీఎస్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ జ్యోతిర్మయచారి, చైర్మన్ కలకొండ భిక్షపతిచారి పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మల్కాజిగిరి: పీవీఎస్ కాలనీలో జరుగుతున్న నాలా విస్తరణ పనులను మంగళవారం కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ పరిశీలించి మాట్లాడారు. నాలా విస్తరణ పనులతో ఇకపై ముంపు సమస్య ఉండదన్నారు. విద్యుత్ స్తంభాల మార్పు తర్వాత పనులు వేగవంతంగా చేస్తామన్నారు. కార్పొరేటర్ వెంట డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, వీఐ రజనీకాంత్, బాబు, సంపత్‌రావు ఉన్నారు.

కంపు కొడుతున్న సర్కిల్ కార్యాలయం!

- నిర్వహణ లేక దుర్గంధంగా మరుగుదొడ్లు
- శుభ్రం చేయాలంటున్న ప్రజలు
- విస్మరిస్తున్న అధికారులు

ఉప్పల్: ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి వస్తే వివిధ రకాల రోగాలు రావడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యాలయంలోని మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో కార్యాలయంలోకి అడుగు పెట్టగానే ముక్కుపుటలదిరేలా కంపు కొడుతోంది. ప్రతి నిత్యం అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టే సిబ్బంది సర్కిల్ కార్యాలయంలో మాత్రం కంపు కొడుతున్నా పట్టించుకోవడం లేదు. మరుగు దొడ్ల నిర్వహణకు ప్రతి ఏటా రూ. వేలల్లో నిధులు కేటాయిస్తున్నా ఆచరణలో మాత్రం శూన్యం కనిపిస్తోంది. అధికారులు మరుగు దొడ్ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో నిత్యం వచ్చి పోయే వారే కాకుండా ఉద్యోగులు సైతం అనారోగ్యానికి గురవుతున్నారు.

ఊడిపోతున్న నల్లాలు..

◆ ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయానికి ప్రతి




ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో మూత్ర శాలల దుస్థితి



ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయం

నిత్యం వేలాది మంది వివిధ పనుల కోసం వస్తుంటారు. గత నాలుగు నెలలుగా ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో మరుగు దొడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. ఎప్పుడో బిగించిన నల్లాలు ఊడిపోయి కొన్ని, నల్లాలు లేక మరికొన్ని, మూత్రశాలలకు సంబంధించిన పైపులు పగిలిపోవడంతో నీరు రాక దుర్గంధంగా మారింది. పర్యావసానంగా వచ్చిన వారికి అత్యవసర సమయాల్లో మరో అవకాశం లేకపోవడంతో మూత్ర శాలను, మరుగు దొడ్లల్లోనే కానిచ్చేస్తున్నారు. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. నీరు లేని కారణంగా మరుగు దొడ్లే కాకుండా కార్యాలయం పూర్తిగా కంపుతో నిండి పోవడం నిత్యకృత్యమయింది. ఈ సమస్య నెలలుగా ఉన్నా ఎవరూ పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు మరుగు దొడ్లకు మరమ్మతులు చేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



నిర్వహణ మెరుగుపరుస్తాం..

త్వరలోనే ధ్వంసమైన మరుగు దొడ్లకు మరమ్మతులు చేయిస్తాం. దుర్గంధంగా మారిన వాటిని గుర్తించి శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటాం. మరుగుదొడ్ల నిర్వహణపై సిబ్బందిని నియమించి నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చూస్తాం.

–నాగేందర్, సర్కిల్ ఈఈ

ఆలయాల అభివృద్ధికి కృషి

ఉప్పల్: ఆలయాలు మన సంస్కృతికి ప్రతీకలని సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ గణేష్‌నగర్‌లోని స్వయంభు సంజీవిని ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆలయాలు, కాలనీ అసోసియేషన్ల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ అంజి రెడ్డి, వైస్ చైర్మన్ హనుమంతు, అర్చకులు శేషా చార్యులు, పోగుల



పూజలో పాల్గొన్న లక్ష్మారెడ్డి

దయాకర్ రెడ్డి, కొండల్‌రెడ్డి, జంగా రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కార్పొరేటర్



మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సుమన్ నాయక్

బోడుప్పల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం మంత్రి సత్యవతి రాథోడ్‌ను బోడుప్పల్ 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. మంత్రిని కలిసిన వారిలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, ముఖ్య సలహాదారులు శ్రీనివాస్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద తదితరులున్నారు.

‘కేంద్రంలోనూ బీఆర్ఎస్ విజయం ఖాయం’



మంత్రిని సత్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్: కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ సరికొత్త పథకాలతో ప్రజల ముందుకు వస్తోందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మంగళవారం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఇటు రాష్ట్రం, అటు కేంద్రంలోనూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, కొండల్ రెడ్డి, జగన్,రవిందర్ గౌడ్, బాలేందర్, శ్యాం పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



గౌతంనగర్: మల్లికార్జుననగర్‌కు చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్‌ను ఆమె కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో బండారి రవి, బైరు అనిల్, వాసుదేవరావు, దత్తు, గోవర్ధన్‌రావు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జి.రాజు, ఈఈ లక్ష్మణ్ ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కాలనీల్లో ధ్వంసమైన రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కొన్ని పనులకు నిధులు మంజూరైనా ప్రారంభించలేదని వాటిని త్వరితగతిన ప్రారంభించాలన్నారు. సఫిల్‌గూడ చెరువులో గుర్రపుడెక్క తొలగించే పనులు చేపట్టాలని సూచించారు. ఈ



అధికారులతో చర్చిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

సమావేశంలో డీఈ మహేష్,ఏఈ మధురిమ, వీఐ రమేష్ పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, యాదవ ఉమెన్ ఫ్రంట్ చైర్‌పర్సన్ బొంతు శ్రీదేవి సావిత్రీబాయి పూలే అవార్డును అందుకున్నారు. ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజాప్రతినిధిగా విశేష ప్రతిభకు ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మంగళవారం రవీంద్ర భారతిలో జాతీయ బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో బొంతు శ్రీదేవి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీసీ వెల్ఫేర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర వెంకటేశం, బీసీ కమిషన్ సభ్యులు కిషోర్, శుభప్రథ్ పటేల్ పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న బొంతు శ్రీదేవి

ఆకట్టుకుంటున్న కళా సిల్క్ వస్త్ర ప్రదర్శన

లాలాపేట: తార్నాకలోని ఐఐసిటి స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్ హాండ్లూమ్ ఎగ్జిబిషన్, సేల్స్ ప్రదర్శన ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు వికాస్ జైన్ పేర్కొన్నారు. గత కొన్ని రోజుల నుంచి కొనసాగుతున్న ఈ ప్రదర్శనకు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. అన్ని రకాల ఫ్యాషన్ వస్త్రాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.



వస్త్రాలు కొనుగోలు చేస్తున్న మహిళలు

అభివృద్ధికి పెద్దపీట



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని కార్పొరేటర్ గున్నాల సునీతాశేఖర్‌యాదవ్ పేర్కొన్నారు. మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లో సుమారు రూ.50 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టనున్న ఆర్‌సీసీ పైపులైన్ పనులను మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలకు ఇబ్బందులు పడుతున్న భరత్‌నగర్ కాలనీవాసులకు ఈ పైపులైన్ పనులతో ఊరట లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గున్నాల చంద్రశేఖర్‌యాదవ్, సాయిబాబు, శ్రీను, శివ, వెంకటేష్, కాలనీవాసులు మహేష్, రమణ, వెంకట్ పాల్గొన్నారు.

టీటీడీ సన్నిధిలో బేతి



తిరుమల తిరుపతి దేవస్థానంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సురేందర్, వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, సుభాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సుశాంత్‌రెడ్డి స్వామిని దర్శించుకున్నారు.

–హబ్సిగూడ

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

బోడుప్పల్: సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయమని 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం హేమానగర్‌లో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణిగౌడ్, మహిళ అధ్యక్షురాలు ధర్మావతి, జమునరెడ్డి, రేవతి, లక్ష్మి, జయ, నీరజ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

మౌలాలి: మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగ్‌రావు కాలనీలో మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సంఘం మండల కార్యదర్శి మంగ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మ, ఇమామ్‌పాషా, అరుణ, షాహీన్, ఉమా, కవిత, అనిత, లక్ష్మమ్మ పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మీ సేవా సెంటర్ వద్ద..

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్‌లోని మీ సేవా సెంటర్ వద్ద మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మల్లికార్జున్ యాదవ్, భాస్కర్, ఆనంద్, అజిత్, సాయి, ప్రతిభ, శైలజ పద్మిని పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

◆ గౌతంనగర్ చౌరస్తాలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

◆ సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ అన్నారు. గౌతంనగర్ చౌరస్తాలోని నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతిలో రవియాదవ్ పాల్గొని నివాళులర్పించారు.

గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్లో..

కాప్రా: గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. మూఢవిశ్వాసాలతో అణిచివేయబడిన మహిళల కోసం అక్షర జ్ఞానమే సామాజిక గౌరవాన్ని అందిస్తుందని తన భర్తతో కలిసి దేశంలోనే మొట్టమొదటగా బాలిక పాఠశాల ఏర్పాటు చేసి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్‌రెడ్డి, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, స్థానికులు నవనీత, రజనీకుమారి, మౌనిక, శ్వేత, పద్మ, జానకీరాణి, సువర్ణ, మాలతి, రాజమణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.



జయంతి వేడుకలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



ఈసీఐఎల్‌లో..



మౌలాలిలో..



జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీతయాదవ్



సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొన్న శ్రీవిద్యగౌడ్



గౌతంనగర్‌లో..

కేలండర్ ఆవిష్కరణ

కుషాయిగూడ: మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని మంగాపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను మంగళవారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆవిష్కరించారు. కాలనీలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సెక్రటరీ రవీందర్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, రమ్మోహన్, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరశర్మ, కిరణ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



వెంకట్రావ్

అల్వాల్: పనికోసం వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మారేడుపల్లిలో నివాసముండే మీసాల వెంకట్రావ్ (40) మూగవ్యక్తి కూలి పని చేస్తుంటాడు. పని నిమిత్తం గత నెల 31న కుషాయిగూడలోని నేతాజినగర్‌కు వెళ్లాడు. పని అనంతరం సాయంత్రం పిల్లి సత్తిబాబుతో ద్విచక్రవాహనంలో కలిసి వస్తుండగా సైనిక్‌పురి చౌరస్తాకు రాగానే ట్రాఫిక్ పోలీసులు ఉండడంతో హెల్మెట్ లేదన్న కారణంగా సత్తిబాబు వెంకట్రావ్‌ను అక్కడే దింపి హెల్మెట్ కోసం వెనుదిరిగాడు. కొద్దిసేపటి అనంతరం సత్తిబాబు వచ్చే సరికి వెంకట్రావ్ కనిపించలేదు. పలు చోట్ల వెతికిన ఆచూకీ లభించకపోడంతో కుటుంబ సభ్యులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అదృశ్యమైన గంటల్లోనే శవమయ్యాడు!

మల్కాజిగిరి: అదృశ్యమైన బాలుడు కొన్ని గంటల్లో శవమై తేలిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు వివరాల ప్రకారం..లాల్‌వాణినగర్‌కు చెందిన యాతం మహేష్‌యాదవ్ కుమారుడు యువన్ (9) చిన్నప్పటి నుంచి మాటలు రాదు. ఈ నెల 2న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తల్లితండ్రులు గుడికి వెళ్లి వచ్చేసరికి యువన్ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అర్ధరాత్రి వరకు గాలించినా ఫలితం లేకపోయింది.

సీసీ కెమెరాలు పరిశీలిస్తే..

ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు ఇంట్లో నుంచి బయటకు వచ్చినట్లు రికార్డయింది. లాల్‌వాణీనగర్ ప్రధాన రహదారి మరో వైపు ఉన్న సీసీ కెమెరా రికార్డులు పరిశీలిస్తే యువన్ అటు వైపు వచ్చినట్లుగా కనిపించలేదు. అనుమానం వచ్చిన పోలీసులు బండచెరువులో ప్రమాదవశాత్తు పడిపోయాడా అన్న కోణంలో వెతకడం ప్రారంభించారు. గుర్రపు డెక్కతీసే యంత్రం పై నుంచి గాలిస్తుండగా చెరువు చివర కాలిన శవాన్ని గుర్తించారు. ఒంటి మీద ఉన్న బట్టలు ఆదారంగా యువన్‌దే మృతదేహంగా నిర్ధారించారు.

అనుమానాలెన్నో..

బండచెరువులో చెత్త వేయకుండా కంచె ఏర్పాటు చేశారు. యువన్ మృతదేహం దొరికిన ప్రాంతంలో కంచె తొలగించి ఉంది. దీనిపై ఆరా తీయగా చెరువులో పందులు పెంచుకునే వారు వాటికి ఆహారం వేయడానికి కంచె తొలగించారని పారిశుద్ధ్య సిబ్బంది చెబుతున్నారు. ఘటనా జరిగిన స్థలానికి ప్రధాన రహదారి కొద్దిదూరంలోనే ఉంది. కాలిపోయిన స్థితిలో మృతదేహం లభ్యమైంది.గస్తీ సిబ్బంది అప్రమత్తంగా ఉండివుంటే ఈ సంఘటనను గుర్తించి ఉండేవారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అధికారుల ఉదాసీనత కారణంగానే తమ కొడుకు చనిపోయాడని తల్లిదండ్రులు ఆరోపించారు. ఘటనా స్థలాన్ని డీసీపీ రక్షితామూర్తి, ఏసీపీ నర్సింహారెడ్డి పరిశీలించారు. జాగిలం కూడా అక్కడక్కడే తిరిగింది.



కాలిన స్థితిలో మృతదేహం



యువన్(ఫైల్)